# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 317 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.13.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## సీఎం చంద్రబాబుకు మంత్రి కొండా సురేఖ లేఖ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

తిరుమల శ్రీవారి దర్శనాలవిషయంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసులను పట్టించుకోవాలని మంత్రి కొండా సురేఖ ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ‘టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రజా ప్రతినిధులు, భక్తులు వారి ప్రవర్తన కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలి. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆమె చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

## గ్రూప్-2 ఫస్ట్ ర్యాంకర్ కోదాడ వాసి.



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

టీజీపీఎస్సీ వెల్లడించిన గ్రూప్–2 ఫలితాల్లో నారు వెంకట హర్షవర్ధన్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్ సాధించారు. 600 మార్కులకుగానూ 447.088 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. కాగా హర్షవర్ధన్ సూర్యాపేట జిల్లా కోదాడ వాసి. ఆయన తండ్రి రమణారెడ్డి కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్గా పనిచేస్తున్నారు. హర్షవర్ధన్ ఏడో తరగతి వరకు ఖమ్మం, 8 నుంచి ఇంటర్ వరకు విజయవాడ, బీటెక్ తాడేపల్లిగూడెంలో చదివారు.

## రవీంద్రభారతిలో నేడు వారికి నియామకపత్రాలు అందించనున్న సీఎం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

హైదరాబాద్ జూనియర్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ లెక్చరర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు రవీంద్రభారతిలో నియామక పత్రాలు అందజేయనున్నారు. జేఎల్ పోస్టుల భర్తీకి 2023లో పరీక్షలు నిర్వహించారు. అవి గత ఏడాది ఫలితాలు విడుదలయ్యాయి. పాలిటెక్నిక్ లెక్చరర్ల పోస్టులకు 2023లోనే పరీక్షలు నిర్వహించారు. జూనియర్ లెక్చరర్ గా 1,290, పాలిటెక్నిక్ లెక్చరర్లుగా 240 మంది ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

## అమరావతిలో 40 వేల కోట్ల పనులకు సీఆర్డీఏ ఆమోదం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 12

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఆయన ఛాంబర్లో సీఆర్డీఏ సమావేశం. సమావేశంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, పయ్యావుల, సీఎస్. రూ.40 వేల కోట్ల నిర్మాణ పనులకు సీఆర్డీఏ పచ్చజెండా కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చేందుకు ఆమోదం. లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ పూర్తయ్యాక రాజధానిలో ప్రారంభం కానున్న పనులు. అమరావతి సిటీలో 6,203 ఎకరాలు సీఆర్డీఏకు మిగిలింది. అందులో దాదాపు 1300 ఎకరాలు వివిధ సంస్థలకు ఇవ్వబోతున్నాం. దాదాపు నాలువేల ఎకరాలు అభివృద్ధి చేసిన ల్యాండ్స్ ను వేలం ద్వారా విక్రయించడం, ఇలా వివిధ మార్గాల ద్వారా రాజధాని నిర్మాణానికి నిధులు సమకూరుస్తాం. పక్కా ప్రణాళికతోనే అమరావతి నగరం అభివృద్ధి జరుగుతుంది.

## భూమి మీదకు రానున్న సునీతా విలియమ్స్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

సాంకేతిక సమస్యలతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుపోయిన సునీతా విలియమ్స్ భూమి మీదకు రానున్నారు. భారత సంతతికి చెందిన (నా సా) వ్యోమగామి సునీతా 9 నెలలుగా అంతరిక్షంలోనే ఉన్నారు. అయితే వ్యోమగాములను భూమి మీదకు తీసుకురావడానికి స్పేస్ఎక్స్ సంస్థ ఈ రోజు క్రూ–10ను ప్రయోగించనుంది. అది ఈనెల 16న ఇద్దరు వ్యోమగాములను తిరిగి భూమి మీదకు తీసుకురానుంది.

## ఎల్లుండి మద్యం దుకాణాలు బంద్..

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

హైదరాబాద్ : హెూలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో మద్యం, కల్లు దుకాణాలతో పాటు బార్లు, రెస్టారెంట్లు మూసివేయాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను ధిక్కరించి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ అసెంబ్లీ తగ్గేదేలే ఇవ్వాల్టి నుంచి అసెంబ్లీ సమావేశాలు ఈ అంశాలపైనే కీలక చర్చ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12



తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ( మార్చి 12) ప్రారంభం కానున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలుగా అధికారపక్షం బరిలోకి దిగుతుండగా ప్రజాసమస్యలపై గొంతెత్తాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది.. ఇక బీజేపీ సూపర్ సిక్స్‌పై అస్త్రాలను రెడీ చేసుకుంటోంది.. ఇలా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగనున్నాయి.. తొలి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం చేయనున్నారు. వెంటనే సభ వాయిదా పడనుంది. అనంతరం స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరగనుంది. ఈనెల 15 నుంచి 18వరకు కులగణనపై చర్చ, బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చలు జరనున్నాయి.. కాగా.. ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా హాజరుకానున్నారు. ఇప్పటికే.. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం నిర్వహించారు. అటు సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రులు ఎమ్మెల్యేలతో భేటీ కానున్నారు. సభలో అనుసరించే వ్యూహాలను రచించనున్నారు.

ప్రధాన అంశాలపై కీలక చర్చ

లక్రృష్ణా జలాల హక్కు, రైతుల ఆత్మహత్యలు, రుణమాఫీ, రైతుభరోసా, స్థానిక సంస్థల నిధుల లేమి వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా అసెంబ్లీ సమావేశాలు సాగనున్నాయి

ప్రధాని మోదీని కలిసేందుకు ఢిల్లీకి అఖిలపక్షం

దేశంలో తొలిసారి కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని ప్రస్తుత రేవంత్ సర్కార్ సభలో గట్టిగా వాదించనుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన తర్వాత కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు యత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. సభను మధ్యలో వాయిదా వేసి ప్రధాని నరేంద్ర మోదీని కలిసేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లే అంశంపై నిర్ణయం తీసుకోనుంది.

అసెంబ్లీ సమావేశాలు ఇలా

మార్చి 12: తొలి రోజు శాసనసభ, మండలి సమావేశాలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. ంతేకాకుండా నేడు బి.ఎ.సి సమావేశం జరగనుంది. సభను ఎంతకాలం నిర్వహించాలనేది బి.ఏ.సి భేటీలో నిర్ణయం తీసుకోనున్నారు. మార్చి 13:గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. మార్చి 14: హెూలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు మార్చి 15–18: కులగణన సర్వే, బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ. మార్చి 18 లేదా 19 2025–26 రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం. మార్చి 27 లేదా 28 అసెంబ్లీ సమావేశాలు ముగిసే అవకాశం.

## గంట ముందే అసెంబ్లీకి కేసీఆర్ ఆసక్తిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే పరామర్శ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12




హైదరాబాద్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. బుధవారం (మార్చి 12) నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సెషన్లో పాల్గొనేందుకు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. హైదరాబాద్?లోని నందినగర్ నివాసం నుంచి అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్?కు అసెంబ్లీ ప్రాంగణం దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ అయ్యారు. అసెంబ్లీ, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు. కొంత కాలంగా అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న కేసీఆర్.. బుధవారం (మార్చి 12) మాత్రం సెషన్ ప్రారంభానికి గంట ముందే అంటే ఉదయం 10 గంటలకే అసెంబ్లీకి రావడం గమనార్హం. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. చివరి బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి హాజరయ్యారు. ఆ తర్వాత మళ్లీ అసెంబ్లీకి రాలేదు. మళ్లీ బుధవారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నారు. అసెంబ్లీలోని ఎల్పీ ఆఫీసులో ఉన్న కేసీఆర్ ను.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కలవటం ఆసక్తిగా మారింది. గూడెం మహిపాల్ రెడ్డి.. తన తమ్ముడి పెళ్లికార్డును స్వయంగా కేసీఆర్ కు అందజేశారు. ఖమ్మం జిల్లా అశ్వరావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కూడా కేసీఆర్ ను కలిశారు. దీనిపై ఆయనే స్పందించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు.. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచినోళ్లే కావటం విశేషం. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యి.. కాంగ్రెస్ టికెట్?పై పోటీ చేసి గెలిచారు

## గవర్నర్ ప్రసంగంలో దశ దిశ లేదు హరీశ్ రావు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12



అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగం పై బీఆర్ఎస్ నేత హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు ఓ ఆసక్తికర పోస్టు పెట్టారు. ‘గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదు. గతేడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదు. గవర్నర్లు మారారు తప్ప, ప్రసంగాలు మారలేదు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లు అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ తో చెప్పించింది. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్ ని కూడా వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. వాస్తవానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నరు. లగచర్ల, న్యాల్కల్, అశోక్ నగర్లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్. ఇవ్వాళ కూడా ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరిట పెద్ద ట్రాన్స్ ఫామేర్మేషన్ చేశారు” అని హరీష్ రావు విమర్శించారు.

## స్ట్రెచర్ అని విర్రవీగిన వాళ్లు స్ట్రెచర్ మీదకు వెళ్లారు రేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్



మార్చి 12 తెలంగాణ మాజీ సీఎం కె.సి.ఆర్ పై సీ.ఎంరేవంత్ రెడ్డి మరోసారి ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణకు జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదని,

లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని సీఎం మండిపడ్డారు. ‘స్ట్రేచర్ ఉందని విర్రవీగారు. స్ట్రెచర్‌పై పడ్డారు’ అని రేవంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకనైనా వైఖరి మార్చుకోవాలని.. లేకపోతే స్ట్రెచర్ నుంచి మార్చురీలోకి వెళ్లడం ఖాయమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్ కి వివాహ పత్రికను అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చేరు: మార్చ్ 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రెడ్డి కి వివాహ పత్రికను అందజేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. విజయవాడ తాడేపల్లిలో గల ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వివాహ ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి ట్రాఫిక్ ప్రాబ్లం లేకుండా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న సీతా రెడ్డి

**హనుమకొండ జిల్లా మార్చి 12 నివాస్ న్యూస్:-**

ఈ రోజు హనుమకొండ జిల్లా హనుమాన్ నగర్ లో ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమంలో సీఐ హనుమకొండ ట్రాఫిక్ సితారెడ్డి రోడ్ల పై చిరు వ్యాపారులను ఆటో డ్రైవర్లను మరియు కిరాణం పాన్ షాప్ అందరితో మాట్లాడి షాపుల ముందు టూ వీలర్ త్రీ వీలర్ నిల్పకూడదని పబ్లిక్ కు ఇలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలని అందరితో మాట్లాడి అందరూ సహకరించాలని సిఐ సీతారెడ్డి అందరితో మాట్లాడడం జరిగింది ఆటో యూనియన్ కిరాణం పాన్ షాప్ చిరు వ్యాపారులు అందరు సహకరిస్తామని చెప్పడంతో మీకు ఎలాంటి సహాయం కావాలన్న చేస్తానని చెప్పిన సీఐ హనుమాన్ నగర్ జంక్షన్ లో ట్రాఫిక్ సిగ్నల్ పెట్టించడం చాలా సంతోషకరమైన విషయం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో కూడా సహకరిస్తానని మీరు కూడా సహకరించాలని తెలిపిన సిఐ హనుమాన్ నగర్ జంక్షన్ లో ఐమాక్స్ లైట్ పెద్ద లైటు ఉండాలని రాత్రిపూట చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి మున్సిపాలిటీ మరియు ప్రభుత్వానికి సహకరించాలని అక్కడి ప్రజలు సిఐ కి విన్నపించుకున్నారు ప్రతిచోట ట్రాఫిక్ సిగ్నల్ ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ సహాయంతో ఎస్సై కానిస్టేబుల్స్ సహాయంతో సిఐ సీతా రెడ్డి హనుమకొండ పరిధిలో ఉన్న ప్రతి చోట ప్రజలకు



ఎలాంటి ప్రాబ్లం లేకుండా ట్రాఫిక్ ప్రాబ్లం లేకుండా చూస్తున్నారు కాబట్టి హనుమకొండ ట్రాఫిక్ సిఐ గా రావడం అదృష్టంగా భావిస్తున్న ప్రజలు ఈరోజు హనుమాన్ నగర్ జంక్షన్ లో సిఐ సీతా రెడ్డి తో రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు లావుడియా రాజు నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిర్ర రమేష్ సమ్మయ్య యాకూబ్ మోహన్ తిరుపతి ఆటో యూనియన్ లీడర్స్ మొదలైన వారు పాల్గొని సీఐ సీత రెడ్డి విన్నపించడం జరిగింది అందరికీ సహకరిస్తానని చెప్పిన హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఎడెల్లి కవితారెడ్డికి రాణి రుద్రమ దేవి జాతీయ పురస్కారం.....





**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి**

జాతీయ మానవ హక్కుల కమిషన్, సామాజిక న్యాయం, తెలంగాణ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి కాళోజి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాణిరుద్రమ దేవి నేషనల్ అవార్డుతో సత్కరించడం జరిగినది. దీనికి నేషనల్ హ్యూమన్రైట్స్ / సోషియల్ జెస్టిస్ చైర్మన్ గాజుల శ్రీనివాస్ అధ్యక్షత మహించడం జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా జెడ్జ్ నిర్మలాంబ హన్మకొండ ఫోర్మెన్ హన్మకొండ డి ఎం అండ్ హెచ్ ఓ లలిత పాల్గొన్నారు, అతిథుల చేతుల మీదుగా రాణి రుద్రమదేవి అవార్డును డా౹౹ ఎడెల్లి కవితారెడ్డి అందుకున్నారు.డా? ఎడెల్లి కవితారెడ్డి ఎస్ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో గత 16 సం౹౹లుగా వేలాదిమంది విద్యార్థులకు విద్యాభోదనం చేయడం జరుగుతున్నది. దీనితోపాటు కొంతమంది పేద విద్యార్థులకు ఎగ్జామ్స్ ఫీజు కట్టె విషయంలో ఆర్థిక సహాయం చేయడం జరుగుతున్నది. దీనితో పాటు కొంతమంది విద్యార్థినులకు అకాడమిక్స్ కాకుండా వారికి గ్రూప్స్ కోచింగ్ ఇవ్వడం ద్వారా చాలా మంది విద్యార్థినిలు గ్రూప్స్ 2 / 4 మరియు రెసిడెన్షియల్ గురుకులాలో ఉద్యోగం పొందడం జరిగింది. ఇవే కాకుండా కొంత మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ కూడా కొనివ్వడం జరిగినది.

ఈ సామాజిక సేవా కార్యక్రమములను గుర్తించి డా? ఎడెల్లి కవితారెడ్డి ని రాణి రుద్రమ దేవి అవార్డుకు ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎనుగు రాకేష్రెడ్డి, వైబ్రెంట్ అకాడమి అధినేత చిట్టెటి రాజేందర్రెడ్డి , ఇతర ప్రముకులు హాజరు కావడం జరిగినది.

# వి6 రిపోర్టర్ కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు నివాస్ న్యూస్**

మార్చి 12 ములుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయక నక్సల్ బరి ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన త్యాగశీలి. ములుగు ప్రజల అభివృద్ధి లక్ష్యంగా మంత్రి సీతక్క అనుక్షణం తపిస్తూ. తనకు తోచిన స్థాయిలో ములుగుని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. అందులో భాగంగా ఈరోజు రాష్ట్ర గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని మంత్రి సీతక్క, ములుగులో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన అనంతరం శీతక్క ఇంచెర్ల గ్రామానికి చెందిన వి6 రిపోర్టర్ రమేష్ ఇటీవలే క్యాన్సర్ తో చికిత్స పొందుతూ మృతి చెందగా. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం



అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ వి6 రిపోర్టర్ రమేష్ మృతి చెందడం ములుగు మీడియా రంగానికి తీరని లోటని ఉన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు పోతూ. ప్రజల పక్షాన నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. పార్టీ పరంగా మరియు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని అన్నారు. వి6 రిపోర్టర్ రమేష్ చనిపోయిన రోజు మంత్రి సీతక్క గారు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పర్యటనలో బిజీగా ఉన్నప్పటికీ వి6 రిపోర్టర్ రమేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# బడ్జెట్ లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్.**



**నివాస్.న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.... తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా బడ్జెట్ లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ కోరారు ... బుధవారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణకు రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలను నివారించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి రక్షణ కవచం స్కీ%శీ%ను ప్రారంభించి 9 నెలలు గడిచిన స్కీం పూర్తిగా అమలు కాలేదని రెండు లక్షల మందికి పైగా ఇవ్వాల్సిన రక్షణ కవచాలను కేవలం 18 వేల మందికి మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు.9 నెలలు గడిచిన ఇంకా పూర్తిస్థాయిలో ఈ స్కీ0ను అందించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తొమ్మిది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడి 43 మంది మృతి చెందారని వారికి ఎక్స్ గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు.ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవిందన్న గీత కార్మికుడు రక్షణ కవచం వాడటం వల్ల తాటి చెట్టు పైనుండి జారిపడినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అందరికీ కూడా ఈ కవచం అందిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని ఆశ భావం చేశారు.గత మూడు సంవత్సరాల నుండి తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన 66 మందికి హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శివ విజయ్ కుమార్ గౌడ్ ఉచిత వైద్యం అందిస్తున్నారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ చేసుకొని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు సురేందర్ గౌడ్,రవిగౌడ్,వెంకప్పగౌడ్,నారాయణ గౌడ్, నరసింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 15.న నేరడుగంలో జరిగే. ఉత్సవాలకు. అహ్వానం.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం నేరడగం గ్రామంలోని విరిక్త మఠంలో ఈ నెల 15 ప్రారంభం అయ్యే జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కు గ్రామ యువకులు ఆ హ్వాన పత్రికను అందజేశారు దీనిపై ఎస్పీ యోగేష్ గౌతమ్.స్పందించినట్లు. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్ రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు విద్యే కీలకం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**అశ్వారావుపేట : మానవాళి మనుగడకు విద్య అత్యంత కీలకమైన అంశమని సత్తుపల్లి మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పంతంగి మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పీఎం శ్రీ ఎంపీ యూపీఎస్ నారంవారిగూడెం లో జరిగిన "ఎమినెంట్ ఎక్స్పర్ట్ టాక్" కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రధాన వక్త గా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్నం చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన "విద్య – ఆవశ్యకత" అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్య లేకుండా ఎవరూ ఏ రంగంలోనైనా రాణించడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని,అంకితభావం,కృతనిశ్చయంతో, ఆత్మవిశ్వాసం,కష్టపడే తత్వం ఈ నాలుగు లక్షణాలు ఉన్నప్పుడు ఎటువంటి విజయాల నైనా సునాయాసంగా అందిపుచ్చుకోవచ్చని ఆయన ఉద్ఘాటించారు.

# మటన్ వండలేదని మర్డర్ చేసాడు



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ మార్చి 12**

మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామశివారు మంజాతండా లో దారుణం.. మాంసం కూర వండలేదని భార్యను అతికిరాతకంగా కొట్టి చంపిన భర్త బాలు. మాలోత్ కళావతి (35) తో ఆమె భర్త బాలు రాత్రి ఎవ్వరు లేని సమయంలో గొడవపడి కొట్టి చంపినట్లు మృతురాలి తల్లి ఆరోపణ. ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీస్ లు.., పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హతపై సుప్రీంకోర్టు నోటీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12**

పదిమంది ఫిరాయింపు ఎంఎల్ఏల అనర్హతవేటు విషయంలో బుధవారం కీలకపరిణామం చోటుచేసుకున్నది. అదేమిటంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావుకు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది. ఎన్నిరోజుల్లో ఫిరాయింపు ఎంఎల్ఏలబి ఆర్ ఎస్ ఎం ఎం ఎల్ ఏ. అనర్హతపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో చెప్పాలని సుప్రింకోర్టు నోటీసుల్లో స్పష్టంగా కోరింది. నోటీసులకు ఈనెల 25వ తేదీలోగా సమాధానం చెప్పాలని కూడా సుప్రింకోర్టు ఆదేశించింది. తాజాగా సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులకు స్పీకర్ గడ్డం ఏమని సమాధానం చెబుతారనే విషయం ఇపుడు ఆసక్తిగా మారింది. 2023లో రేవంత్ రెడ్డి. నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ తరపున గెలిచిన పదిమంది ఎంఎల్ఏలు అధికారపార్టీలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే. నిజానికి ఫిరాయింపుల రాజకీయానికి తెరలేపిందే కేసీఆర్9కే సి ఆర్ ). 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ళల్లో టీడీపీ, కాంగ్రెస్ కు చెందిన 23 మంది ఎంఎల్ఏలు, 18 మంది ఎంఎల్సీలు, నలుగురు ఎంపీలను బీఆర్ఎస్ లోకి లాగేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. తాను అధికారంలో ఉన్నపుడు యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడిన కేసీఆర్ ప్రతిపక్షంలోకి రాగానే అవే ఫిరాయింపులకు రేవంత్ పాల్పడటాన్ని మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అందుకనే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పదిమంది ఎంఎల్ఏలపై వెంటనే అనర్హత వేటువేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టుల్లో కేసులు వేశారు. మొదట బీఆర్ఎస్ వేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. అసెంబ్లీ స్పీకర్ వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకునేదిలేదని హైకోర్టు స్పష్టంగా తేల్చేసింది. కాకపోతే అనర్హత వేటు విషయంలో ఏదో ఒక నిర్ణయం తొందరగా తీసుకోమని మాత్రం స్పీకర్ కార్యాలయానికి సూచించింది. హైకోర్టులో తాము ఆశించినట్లుగా తీర్పురాకపోవటంతో వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్(కే టి ఆర్ ) సుప్రింకోర్టులో పిటీషన్ దాఖలుచేశారు. స్పీకర్ అధికారాల్లో తాము జోక్యంచేసుకుని శాసనవ్యవస్థ అధికారాల్లోకి జొరబడేందుకు హైకోర్టు నిరాకరించింది. అందుకనే కేటీఆర్ తాను సుప్రింకోర్టులో కేసు వేయటమే కాకుండా పార్టీకి చెందిన మరో ఇద్దరు ఎంఎల్ఏలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో కూడా కేసులు దాఖలుచేయించారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏలు దాఖలుచేసిన కేసులపైన సుప్రింకోర్టు విచారణ చేస్తోంది. విచారణలో భాగంగానే బుధవారం స్పీకర్ కు సుప్రింకోర్టు నోటీసులు జారీచేసింది. మరీ నోటీసులకు స్పీకర్ ఏమని సమాధానం ఇస్తారో చూడాలి.

స్పీకర్ చర్యపై సర్వత్రా ఉత్కంఠ

సుప్రింకోర్టు నోటీసుల జారీనేపధ్యంలో స్పీకర్ ఏమిచేస్తారనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ పెరిగిపోతోంది. అసెంబ్లీ సెక్రటేరియట్ వర్గాల సమాచారం ప్రకారం స్పీకర్ అధికారాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకునేందుకు లేదు. ఎంఎల్ఏల అనర్హతపై పలానా సమయంలోగా లేదా ఇంత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ రూల్ బుక్ లో ఎక్కడా లేదు.



స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం పార్టీలకు, ఎంఎల్ఏలకే కాదు చివరకు కోర్టులకు కూడా లేవు. అయితే ఏ విషయంలో అయినా స్పీకర్ నిర్ణయం తీసుకుంటే దాన్ని చాలెంజ్ చేస్తు ఎవరైనా కేసు వేస్తే దాన్ని సమీక్షించే అధికారాలు కోర్టులకు ఉన్నాయి. ఇదే విషయం లోక్ సభ స్పీకర్ గా పనిచేసిన సోమ్ నాథ్ చటర్జీ హయంలో నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఫిరాయింపు ఎంపీల విషయంలో చటర్జీ తొందరగా నిర్ణయం తీసుకోవటంలేదని కొందరు ఎంపీలు సుప్రింకోర్టులో పిటీషన్ వేశారు. పిటీషన్ ఆదారంగా లోక్ సభ స్పీకర్ ఆధ్వర్యంలో రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లతో సమావేశం నిర్వహించారు.

పార్లమెంటు, అసెంబ్లీల స్పీకర్ల నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకునేందుకు లేదని సమావేశంలో తీర్మానించారు. అదే తీర్మానాన్ని చటర్జీ రాష్ట్రపతి ద్వారా సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ కు పంపారు. ఆ తర్వాత ఏమైందో తెలీదు కాని ఫిరాయింపు ఎంపీల అనర్హత వేటువిషయంలో కోర్టులో విచారణ జరగలేదు. ఇక ఏపీ, తెలంగాణ విషయానికి వస్తే 2014–19 మధ్య చంద్రబాబునాయుడు 2014–2023 మధ్య కేసీఆర్ యధేచ్చగా ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఫిరాయింపులకు వ్యతిరేకంగా ఏపీలో వైసీపీ(వై సి పి ), తెలంగాణలో టీడీపీ(టి డి పి ), (కాంగ్రెస్) వేసిన కేసుల విషయంలో హైకోర్టు సీరియస్ గా స్పందించని విషయాన్ని సెక్రటేరియట్ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

గతంలో స్పందించని కోర్టులు ఇపుడు స్పందించకూడదని ఏమీలేదు. కాకపోతే స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదే ఇప్పుడుప్రశ్న. సుప్రింకోర్టు జారీచేసిన నోటీసులపై స్పీకర్ స్పందించకపోయినా, లేదా శాసనవ్యవస్థ అధికారాల్లోకి న్యాయవ్యవస్థ జొరబడకూడదనే విషయాన్ని గుర్తుచేస్తు నోటీసులకు సమాధానం ఇచ్చినా సుప్రింకోర్టు ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. ఇటు సుప్రింకోర్టు అటు స్పీకర్ గనుక అధికారాల పరిధి విషయంలో గట్టిగా నిలబడితే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ తప్పదనే అనిపిస్తోంది. ఇదేవిషయాన్ని రేవంత్ రెడ్డి కూడా ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తాము వేసిన పిటీషన్ల విషయంలో కోర్టులో ఎందుకు ఇంతసీరియస్ గా స్పందించలేదని రేవంత్ సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎంఎల్ఏలపై ఎట్టి పరిస్థితుల్లోను అనర్హత వేటుపడదని రేవంత్ గట్టిగానే చెబుతున్నారు. ఈ నేపధ్యంలో నోటీసులకు స్పీకర్ స్పందన ఏమిటో చూడాల్సిందే.

# నేడు విజయవాడ సీఐడీ ఆఫీస్‌కు విజయసాయిరెడ్డి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 12

కాకినాడ పోర్ట్ వాటాల బదిలీకేసులో ఇప్పటికే నోటీసులు కేవీ రావు ఫిర్యాదు మేరకు విజయసాయిపై కేసు నమోదు ఉ.11 గంటలకు విచారణకు హాజరుకానున్న విజయసాయి ఇదే కేసులో గతంలో ఈడీ విచారణకు హాజరైన విజయసాయి.

# న్యూడ్ వీడియో కాల్స్‌తో ఎమ్మెల్యే వేముల వీరేశంను బ్లాక్ మెయిల్ చేసిన సైబర్ నేరగాళ్లు అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తింపు వారం క్రితం వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్ చేసి, ఆ తర్వాత వాట్సాప్ నెంబర్‌కు స్క్రీన్ రికార్డు పంపి డబ్బులు డిమాండ్ చేసిన నిందితులు మధ్యప్రదేశ్ పోలీసుల సహకారంతో నిందితులను నకిరేకల్‌కు తీసుకొచ్చిన పోలీసులు

# ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం

ఏపీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

రేపు అధికారికంగా ముగియనున్న ఉపసంహరణ గడువు. అనంతరం అధికారిక ప్రకటన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తయింది. నామినేషన్ల పరిశీలన అనంతరం తెలంగాణలో విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, దాసోజు శ్రవణ్ పోటీలో ఉన్నారు. ఇక ఏపీ నుంచి బీటీ నాయుడు, గ్రీష్మ, బీదా రవిచంద్ర, సోము వీర్రాజు, నాగబాబు నామినేషన్లు సమర్పించారు. రేపటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా అదే రోజు సాయంత్రం ఈసీ ప్రకటన వెలువరించనుంది. ఇండిపెం డెంట్ల నామిషన్లు నిబంధనలకు లోబడి లేకపోవడంతో ప్రధాన పార్టీలకు చెందిన ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నిక లాంఛనం కానుంది.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యే కోటాలో ఐదుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఈ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ సోమవారం ముగిసింది. ఐదు స్థానాలకు కూటమి పార్టీల నుంచి ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జనసేన నుంచి నాగబాబు.. టీడీపీ తరఫున బీటీ నాయుడు, బీద రవిచంద్ర, కావలి గ్రీష్మ.. బీజేపీ నుంచి సోము వీర్రాజు నామపత్రాలు దాఖలు చేశారు. మంగళవారం వాటిని పరిశీలించారు. సాంకేతికంగా నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ వరకు గడువు ఉండడంతో ఆ తర్వాత వీరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. వీర్రాజును బీజేపీ ఎమ్మెల్యేలతోపాటు టీడీపీ ఎమ్మెల్యేలు బలపరిచారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

తెలంగాణలో

ఈ నెల 29తో పదవీకాలం ముగియనున్న ఐదు ఎమ్మెల్సీ



స్థానాలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన పూర్తి అయింది. ఐదు స్థానాలకుగాను బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, కాంగ్రెస్, మిత్రపక్షమైన సీపీఐ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, సత్యం నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు సక్రమమైనవిగా తేలింది. గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తరువాత బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నిక అయినట్టు ప్రకటిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తయింది. నామినేషన్ల పరిశీలన అనంతరం తెలంగాణలో విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, దాసోజు శ్రవణ్ పోటీలో ఉన్నారు. ఇక ఏపీ నుంచి బీటీ నాయుడు, గ్రీష్మ, బీదా రవిచంద్ర, సోము వీర్రాజు, నాగబాబు నామినేషన్లు సమర్పించారు. రేపటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా అదే రోజు సాయంత్రం ఈసీ ప్రకటన వెలువరించనుంది. ఇండిపెం డెంట్ల నామిషన్లు నిబంధనలకు లోబడి లేకపోవడంతో ప్రధాన పార్టీలకు చెందిన ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నిక లాంఛనం కానుంది.

# వేంకటేశ్వర స్వామి కళ్యాణం వివాదం హిందూ ధర్మం, చట్ట పరమైన అనుమానాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

తిరుపతిలో వేంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహణలో నూతన వివాదం నెలకొంది. ప్రముఖ ధర్మకర్త ఎస్.ఆర్.ఆర్ రంగ రాజు మరణానంతరం, ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది. హిందూ ధార్మిక నియమాలు, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయం తీసుకోవడం తప్పని న్యాయ నిపుణులు మరియు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

ధర్మ సంబంధిత వ్యతిరేకత

హిందూ వైదిక ధర్మం ప్రకారం, ఒక కుటుంబ సభ్యుడు మరణించిన తర్వాత, వారి కుటుంబ సభ్యులు 12 నెలల పాటు ఆలయ పూజల్లో పాల్గొనడం, పూజలు చేయడం నిషిద్ధం. ఇది భారతీయ సనాతన ఆచారాల్లో చాలా ప్రాముఖ్యత గల నియమం.

ఇంతకుముందు ఉద్ధరణ:

అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి తల్లి మరణించిన సందర్భంలో భద్రాచలం రామయ్య కళ్యాణానికి హాజరు కాలేదు. ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించకుండా, దైవజ్ఞుల సలహా మేరకు హిందూ ధర్మాన్ని గౌరవించారు. అదే విధంగా, ధర్మకర్త కుటుంబ సభ్యులు ఆలయ కార్యకలాపాల్లో పాల్గొనకూడదనే నియమాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ నియమాలు, ధర్మకర్త నియామకం

ధర్మకర్త ఎస్.ఆర్.ఆర్ రంగ రాజు మరణించినప్పటికీ, ఆయన కుమారులను కొత్త ధర్మకర్తగా నియమిస్తూ ఇప్పటి వరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయలేదు. దీనిని పరిగణనలోకి తీసుకోకుండా, వారి ఆధ్వర్యంలో ఆలయ కళ్యాణం జరిపించాలనే నిర్ణయం హిందూ ధర్మానికి విరుద్ధంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

భక్తుల అభిప్రాయాలు – ఆభరణాల అలంకరణపై అభ్యంతరాలు

భక్తుల అభిప్రాయాల ప్రకారం, దివంగత ధర్మకర్త కుటుంబ ఆధీనంలోకి వచ్చిన 800 గ్రాముల బంగారు ఆభరణాలను కళ్యాణోత్సవంలో వినియోగించాలని కోరుతున్నారు. అయితే, ఇది కూడా హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం సముచితం కాదని కొందరు వాదిస్తున్నారు.

చట్టపరమైన చర్యల కోసం వినతి

ఈ వివాదంపై సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి స్పందించారు. అలాంటి కార్యాకలాపాలు హిందూ ధర్మానికి, చట్టానికి విరుద్ధమని పేర్కొంటూ సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రాలు పంపారు.

వాటిలో ప్రధానంగా అభ్యంతరాలు ఇలా ఉన్నాయి:

1. ధర్మకర్త మరణించిన 12 నెలల కాలంలో కుటుంబ సభ్యులు ఆలయ పూజల్లో పాల్గొనరాదు.



2. ప్రభుత్వం ధర్మకర్త నియామకంపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వకముందు, వారి ఆధ్వర్యంలో ఆలయ కార్యక్రమాలు జరపకూడదు.

3. హిందూ ధర్మానికి విరుద్ధంగా ఏ కార్యక్రమాలు జరిగినా, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.

తీర్మానం

దేవాదాయ శాఖ అధికారులు హిందూ ధర్మ నియమాలను గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకోవాలి. భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేలా, చట్టబద్ధంగా, ధార్మిక పరంగా సమంజసమైన చర్యలు తీసుకోవాలని న్యాయ నిపుణులు, భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వివాదంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి.

# 'మంత్రి' ఇలాకాలో లేని 'ఫుడ్ సేఫ్టీ'

## ప్రమాణాలు లేని 'శీతల్ మిల్క్ ప్రొడక్ట్స్' తనిఖీలు చెయ్యని ఫుడ్ సేఫ్టీ అధికారులు.

సంగారెడ్డి , మార్చి 12,నివాస్ న్యూస్..

మంత్రి దామోదర్ ఇలాఖాలో కనీస ప్రమాణాలు పాటించని చిరు తిండ్లు అమ్మకం యథేచ్ఛగా కొనసాగుతుంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద గల న్యూ మల్లికార్జున కిరాణా జనరల్ స్టోర్ లో కనీస ప్రమాణాలు పాటించని చిరు తిండ్లు అమ్మకం యథేచ్ఛగా గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతుంది. సీతల్ ఫ్రోజెన్ డెసర్ట్ హిమాలయ మిల్క్ ప్రొడక్ట్స్ పేరు మీద కోన్ ఐస్ క్రీమ్ లు చిన్నారులు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి చూడగానే అంత ఖాళీగా దర్శనమిచ్చింది. తిరిగి షాపు దగ్గరికి వెళ్లి రిటర్న్ తీసుకోమని పంపిస్తే మీ డాడీని తీసుకురండి చూద్దాం అన్నారట.! ఆ పాప తండ్రిని కూడా తీసుకోని వెళ్లి నిలదీసి అడుగగా బండారం బయటపడింది. ఆ షాపులో వున్నా మొత్తం స్టాక్ తనిఖీ చేయగా కండ్లు బైర్లు కమ్మే నిజాలు దర్శనమిచ్చాయి. వెంటనే దుకాణ యజమాని 'కృష్ణ' తీసి చూపించగా అది కూడా ఖాళీగా దర్శించింది. పొంతనలేని సమాధానాలతో తప్పును కప్పి పుచ్చుకొని ప్రయత్నం చేశాడు. శీతాకాలంలో ఐస్ క్రీమ్ ల పేరిట చిన్నారుల ప్రాణాలకు



ఏదైనా హానిగాని జరిగితే బాధ్యులు ఎవ్వరూ? కంపెనీలు బాధ్యత తీసుకుంటాయా.? యాజమాన్యాలు తీసుకుంటాయా..? ఇలాంటి నకిలీ ప్రొడక్ట్స్ పై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తరచుగా ఆహార ప్రమాణాల తనిఖీలు జరగక పోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అక్కడ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు 'శీతల్ మిల్క్ ప్రొడక్ట్స్ పై, యజమానిపై చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

# ఛీ ఛీ కన్నతండ్రే కాలునాగులా కాటేశాడు నరకం చూసిన మైనర్ బాలిక

**నాన్న అంటే నడిచే దేవుడిలా భావిస్తారు పిల్లలు**

**ముఖ్యంగా ఆడపిల్లలకు తండ్రితో ఎంతో ఎమోషనల్ బాండింగ్ ఉంటుంది**

**కూతుర్ని ఓ ప్రిన్సెస్‌లా చూసుకునే నాన్నలు మనకు సమాజంలో ప్రతి చోటా కనిపిస్తూనే ఉంటారు**

**ఆకతాయిలు ఏడిపించినా.. చదువులు ఒత్తిడి వేధిస్తున్నా..**

**ఇలా భరించలేని ఏ సమస్య వచ్చినా నాన్నతోనే షేర్ చేసుకుంటారు కొందరు కుమార్తెలు**

**కానీ ఓ తండ్రే కూతురి పాలిట కాలకేయుడయ్యాడు.**

**కన్నబిడ్డనే చెరిచాడు**

రాజమండ్రి నివాస్ న్యూస్ మార్చి 12

తండ్రి ఆకృత్యం గురించి బయటకు చెప్పలేక.. పంటి బిగునవ బాధను భరిస్తూ తల్లిడిల్లిపోయింది ఆ పాప. పాఠశాలలో ఆ అమ్మాయి ముభావంగా ఉండటాన్ని గమనించిన టీచర్.. ఏం జరిగిందని అడగ్గా.. జరిగిన దారుణాన్ని చెబుతూ బావురుమంది. దీంతో టీచర్స్ సాయంతో పాప పోలీసులకు వాంగ్మూలం ఇవ్వడంతో పోక్సో కేసు నమోదు అయ్యింది. రాజమండ్రి త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ వ్యక్తి(45) మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి 17 ఏళ్ల కిందట మ్యారేజ్ అవ్వగా.. ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు రావడంతో.. ఎనిమిదేళ్ల కిందట బిడ్డల్ని తీసుకుని భార్య అమ్మగారింటికి వెళ్లిపోయింది. తండ్రికి చేదోడుగా ఉండేందుకు.. పదిహేనేళ్ల పెద్ద కుమార్తె మూడేళ్లుగా అతని వద్దే ఉంటోంది. టౌన్‌లోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదవుతుంది. మంగళవారం స్కూల్‌కు వచ్చిన బాలిక



ముభావంగా ఉండడాన్ని టీచర్స్ గమనించారు. బాలికను దగ్గరికి తీసుకుని మాట్లాడితే.. తండ్రి చేస్తోన్న ఆకృత్యాన్ని వివరించి వెక్కి వెక్కి ఏడ్చింది. విషయం విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన టీచర్స్.. వారి సహకారంతో పోలీసులకు కంప్లైంట్ చేశారు. కొద్ది నెలల కిందట మద్యం మత్తులో తండ్రి తనపై తొలిసారి లైంగిక దాడి చేశాడని.. నాటి నుంచి నిత్యం అఘాయిత్యానికి పాల్పడుతున్నాడని పోలీసులకు బాలిక చెప్పింది. దీంతో పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన 'నివాస్ న్యూస్' జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి, మార్చి 12,నివాస్ న్యూస్...

సంగారెడ్డి జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీ పంకజ్ పరితోష్ ఐపీఎస్ కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎన్ఐ 'నివాస్ న్యూస్' రిపోర్టర్, సంగారెడ్డి ప్రతినిధి 'ఎండీ ఇర్షాన్', ఇతర రిపోర్టర్లు యాండి.చవాన్ ఈశ్వర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు సీరియస్ వార్నింగ్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 12 మధ్యంతర బెయిల్ గడువు పొడిగించే ప్రసక్తే లేదన్న హైకోర్టు.అవసరమైతే చెన్నై నుంచిఫ్లైట్‌లో వచ్చి లొంగిపోవాలని ఆదేశం.

# పాకిస్తాన్ రైలు హైజాక్.20మంది సైనికులను చంపేశాం.బలూచిస్తాన్ టెర్రరిస్టులు.




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

పాకిస్తాన్ రైలు హైజాక్ చేసిన బలూచిస్తాన్ వేర్పాటు వాద టెర్రరిస్టులు 20మంది పాక్ సైనికులను చంపేసినట్లు ప్రకటించారు. మంగళవారం (మార్చి11) పాకిస్తాన్ లోని పర్వత ప్రాంతాల్లో బలూ లిబరేషన్ ఆర్మీకి చెందిన టెర్రరిస్టులు రైలును హైజాక్ చేసి దాదాపు 450 మంది ప్రయాణికులను బంధించిన విషయం తెలిసిందే.అయితే బంధించిన వారిలో మహిళలు, పిల్లలు, వృద్ధులను, బలూచిస్తాన్ పౌరులను 182మందిని విడిచిపెట్టినట్లు తెలిపారు. పాక్ సైన్యం జోక్యం గనక చేసుకుంటే బందీలుగా ఉన్న వారిని ఉరితీస్తామని ఉగ్రవాద సంస్థ హెచ్చరించింది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ సరిహద్దులో ఉన్న బలూచిస్తాన్ స్వాతంత్ర్యం కోసం పనిచేస్తున్న బలూ లిబరేషన్ ఆర్మీ ఈ హైజాక్ చేసింది. క్వెట్టానుంచి పెషావర్ కు వెళ్తున్న జాఫర్ ఎక్స్ ప్రెస్ ను పాకిస్తాన్ పర్వత ప్రాంతాల్లో ఉగ్రవాదులు హైజాక్ చేశారు. ఈ ప్రాంతంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ నంబర్ టన్నెల్ దగ్గర సాయుధ ఉగ్రవాదులు రైలును ఆపారు. ఈ సొరంగాల లోపల రైళ్ల వేగం తరచుగా నెమ్మదిగా ఉంటుంది. రైల్వే ట్రాక్‌పై బాంబు దాడి చేసి ఆపై హైజాక్ చేసినట్లు తెలుస్తోంది. తిరుగుబాటుదారులకు నిలయంగా ఉన్న బలూచిస్తాన్ లో బలూచ్ జాతీయవాద ఉగ్రవాదులు ఈ ప్రావిన్స్ వనరులలో ఎక్కువ వాటాను డిమాండ్ చేస్తున్నారు. గతేడాది కరాచీ విమానాశ్రయానికి సమీపంలోని పోర్ట్ ఖాసిమ్ ఎలక్ట్రిక్ పవర్ కో దగ్గర చైనా కార్మికుల కాన్వాయ్‌ను లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులు చేశారు. ఈ దాడిలో ఇద్దరు చైనా జాతీయులు మృతిచెందారు.

# రామగుండం అర్ధరాత్రి పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

రామగుండం నివాస్ న్యూస్ మార్చి 12

రామగుండం:అర్ధరాత్రి పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం అర్ధరాత్రి వేళ రామగుండం రైల్వే స్టేషన్, గోదావరిఖని బస్ స్టాండ్, రామగుండం పోలీస్ స్టేషన్, పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. నూతనంగా రామగుండం పోలీస్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయన అర్ధరాత్రి వేళ గోదావరిఖని, రామగుండం ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉంటుంది. పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో సీపీ ప్రత్యక్షంగా పరిశీలించారు.



# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు

**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 12**

పేద బడుగు బలహీన అట్టడుగు మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో అనునిత్యం విస్తృతమైన సేవలను అందించి. పేదప్రజల గుండెచప్పుడుగా మారిన ఒకే ఒక్క అత్యంత ప్రజాకర్షక నాయకులు,జన హృదయ విజేత,మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి,వైయస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దానప్పలు అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)87వ వార్డు పరిధిలో ఉన్న అప్పికొండ కాలనీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ,వైయస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దుగ్గపు దానప్పలు సంయుక్తంగా హాజరై మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం మూడు రంగుల యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైయస్సార్సీపీ)పతాకాన్ని గగనవీధుల్లో సగర్వంగా ఎగురవేసి,భారీ కేకు కట్ చేసి అందరి నోటిని తీపి చేశారు,ఈ కార్యక్రమంలో ఈ మహత్తరమైన వేడుకలో వైయస్సార్సీపీ బీసీ సెల్ వార్డు అధ్యక్షులు ముద్దపు దామోదర్,బొండా గోవిందరాజులు,గాలి నూకరాజు,ఎస్ గణపతి,పోలవరపు గోవిందా,డి శ్రీనివాసరావు,మహిళా నాయకురాలు ఎన్నేటి కుమారి,ఎస్ సత్యవతి,ఎస్ పార్వతి,జీ బుజ్జమ్మ,వై వెంకట లక్ష్మి,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,




వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,అనంతరం వైయస్సార్సీపీ"ఉక్కు వాడ"గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త,టీఎన్ఆర్ విద్యా సంస్థల అధినేత తిప్పల దేవన్ రెడ్డి పిలుపు మేరకు విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పార్టీ అద్యక్షులు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునందుకుని నిర్వహిస్తున్న"ఫీజు రీయింబర్స్మెంట్"పోరులో పాల్గొనడానికి ద్విచక్రవాహనాలపై భారీగా తరలివెళ్లారు.

# పేద ప్రజలకు అండగా వైయస్సార్సీపీ పార్టీ కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వరరావు





**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తున్న కోట్లాది మంది పేదప్రజల అభ్యున్నతికి అంకితభావంతో విస్తృతమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందించాలన్న సత్సంకల్పంతో"మహానేత"దివంగత ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖర రెడ్డి తనయుడు,జన హృదయ విజేత,మాట తప్పని మడమతిప్పని మహోన్నత వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ(వైయస్సార్సీపీ)ని స్థాపించడం జరిగిందని మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)40వ వార్డు కార్పొరేటర్,ప్రముఖ తెలుగు సినీ నిర్మాత,నటులు,ప్రముఖ సంఘసంస్కర్త,డాక్టర్.గుండపు నాగేశ్వరరావు(జీఎన్ఆర్)అన్నారు,పశ్చిమ నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రాంతంలోనున్న జీవీఎంసీ 40వ వార్డులో వైయస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే,ప్రముఖ సినీ నిర్మాత,ప్రముఖ సంఘసంస్కర్త,డాక్టర్.మళ్ళా విజయప్రసాద్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో పార్టీ శ్రేణుల కేరింతలు నడుమ పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేకు కట్ చేసి అందరి నోటిని తీపి చేశారు,అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులను స్థానిక ప్రజానీకాన్ని ఉద్దేశించి డాక్టర్.గుండపు నాగేశ్వరరావు(జీఎన్ఆర్)మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తొమ్మిది సంవత్సరాలకు విభాజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎన్నెన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటిని త్రికరణశుద్ధిగా పటిష్టవంతంగా అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని స్థానిక ప్రజలు,పార్టీ శ్రేణుల హర్షధ్వానాల మధ్య సగౌరవంగా తెలియజేశారు,అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు విశాఖ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న"ఫీజు రీయింబర్స్మెంట్-యువత పోరు"ధర్నాలో పాల్గొనడానికి వార్డు నుంచి భారీ వాహన శ్రేణితో తరలివెళ్లారు,ఈ మహత్తరమైన వేడుకలో మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,స్థానికప్రజలు,పార్టీ శ్రేణులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయపడిన బాలకృష్ణ ను పరామర్శించిన యువనేత ధనసరి సూర్య

**వరంగల్ నివాస్ న్యూస్ మార్చి 12**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి . సీతక్క సూచనల మేరకు నిన్నటి రోజున రోడ్డు ప్రమాదం లో గాయపడిన జిల్లా ప్రచార కార్యదర్శి / రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ను బుధవారం రోజు వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అయన ను పరామర్శించి సర్జన్ డాక్టర్ తో మాట్లాడి సకాలంలో సరైన చికిత్స అందించాలి అని తగు సూచనలు చేసి పరామర్శించిన యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య ఈ కార్యక్రమం లో....

మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే కొత్త రూ.100, రూ.200 నోట్లు


प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

March 11, 2025

**Issue of ₹100 and ₹200 Denomination Banknotes in Mahatma Gandhi (New) Series bearing the signature of Shri Sanjay Malhotra, Governor**

The Reserve Bank of India will shortly issue ₹100 and ₹200 denomination Banknotes in Mahatma Gandhi (New) Series bearing the signature of Shri Sanjay Malhotra, Governor. The design of these notes is similar in all respects to ₹100 and ₹200 banknotes in Mahatma Gandhi (New) Series. All banknotes in the denomination of ₹100 and ₹200 issued by the Reserve Bank in the past will continue to be legal tender.

Press Release: 2024-2025/2351

(Puneet Pancholy)
Chief General Manager



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12**

ఈ మేరకు మంగళవారం కీలక ప్రకటన చేసిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.బి.ఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకాలతో త్వరలోనే కొత్త నోట్ల విడుదల మహాత్మ గాంధీసిరీస్‌తోనే ఈ కొత్త నోట్లు ఉంటాయని స్పష్టం చేసిన ఆర్బీఐ కొత్త నోట్లు అందుబాటులోకి వచ్చినా.. పాత నోట్లు చెల్లుబాటు అవుతాయని క్లారిటీ.

# అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి పొన్నం అసహనం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12**

జర్నలిస్టుల వద్ద ఉన్న పాత అసెంబ్లీ పాసులను పరిశీలించిన పొన్నం ఇంకా పాత కార్డులనే కొనసాగించడంపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి ఇంకెప్పుడు మారుస్తారంటూ సెక్రెటరీని ప్రశ్నించిన పొన్నం

# జర్నలిస్టుల అరెస్టులు ,ప్రజాస్వామ్యానికి ముప్పు

## అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12**

ప్రముఖ మహిళా జర్నలిస్ట్ రేవతిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామం. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛా భావనను అణిచివేసే ఈ చర్యలను నిరసించకుండా ఉండలేం.

"జర్నలిజం అంటే"
నిజాన్ని వెలికితీయడం,
దుష్టులను నిలదీయడం,
బాధితులకు గొంతుకవడం!

రైతు బంధు అందక రైతు ఆవేదన వ్యక్తం చేసిన వీడియో వైరల్ కావడమే రేవతి అరెస్టుకు కారణమైతే, ఇంతకంటే స్పష్టమైన మీడియా ఆంక్షలు మరొకటి ఉండవు.

"ధర్మం మానితే దేశం మునిగిపోతుంది"
నీతి మంటగలిస్తే న్యాయం శూన్యమవుతుంది"

రేవతిని అరెస్టు చేయడమే కాకుండా, ఆమె ఫోన్, ల్యాప్‌టాప్, భర్త ఫోన్, యూట్యూబ్ ఛానల్ ఆఫీస్ సీజ్ చేయడం ఇది మౌనం చెరిపే కుట్ర!

సత్యం వెలుగునిస్తే
అధికారం దూషించడమేనా?
మాధ్యమం ప్రశ్నిస్తే
దాన్ని మణిచివేయడమేనా?

ఈ అరెస్టుపై అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా స్పందించారు. మీడియాపై పెరుగుతున్న దౌర్జన్యాన్ని ఖండిస్తూ, జర్నలిస్టులందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

"వేమన పలికిన మాటలు మరిచిపోవద్దు!"



"న్యాయముండగ నేల నిలుస్తది"
"అధర్మమిచ్చినా గతి నిలువదు"

ప్రజాస్వామ్య రక్షణకు మీడియా స్వేచ్ఛే ప్రధాన ఆయుధం. అధికార దుర్వినియోగం ఎదిరించే ప్రతి జర్నలిస్టుకీ మద్దతుగా నిలవాల్సిన సమయం ఇది

# కాంగ్రెస్ పార్టీ మనందరిది

## గీసుగొండ ప్రజల సహకారంతోనే ఎదిగాం- కొండా మురళి

**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

గీసుగొండ కొమ్మాల జాతరకు ప్రభ బండ్లు కట్టుడే వంద డప్పులు పెట్టుడే అని కొండా మురళీ అభిమానులతో గంభీర స్వరంతో అన్నారు. మండలంలోని మనుగొండలో అభిమానులతో ముచ్చటించి బోజనంచేసి అనంతరం అభిమానులతో ద్విచక్ర వాహన ర్యాలితో బయలుదేరి కొమ్మాల లో కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న ప్రభ బండిని కొండా మురళి పరిశీలించి మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ మనదే అని, గీసుకొండ ప్రజలు , పార్టీ కార్యకర్తలతోనే ఇంత పైకి ఎదగానని ఆయన అన్నారు. మండల ప్రజల కాళ్లకి ముళ్ళు గుచ్చిన నేనే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఇక రాడు ఇక అంతే అనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎవరికి ఆపదొచ్చిన వరంగల్ క్యాంప్ ఆఫీస్ కి వస్తే కొంచం టైం పట్టినా మీ పని చేసి కడుపునిండా అన్నం పెట్టి పంపిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజ్, రడం భరత్, వీరగొని రాజ్ కుమార్ , మర్రెడ్డి,శోభన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ,కొండా అభిమానులు పాల్గోన్నారు.




# త్రిమూర్తుల ఆధ్వర్యంలో గీసు "కొండ"ను షేక్ చేసిన "కొండా"

**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

అధికార మదంతో కొంతమంది చోటా మోటా నాయకులు చేస్తున్న అరాచకాలను ఎంత మాత్రం సహించేది లేదని గీసుగొండ మండల ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా కొండంత అండగా ఉంటానని అల్లం బాలకిషోర్ రెడ్డి, వీరగోని రాజ్ కుమార్, రడం భరత్ ఆధ్వర్యంలో మండల ప్రజలందరికీ హామీ ఇవ్వడం జరిగింది.... అల్లం బాలకిషోర్ రెడ్డి ఇంటి ఆవరణలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో తెలియజేయడం జరిగింది... అనంతరం "త్రిమూర్తుల" ఆధ్వర్యంలో నిర్వహించే కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర లో కాంగ్రెస్ పార్టీ ప్రభ బండిని స్వయంగా వీక్షించడానికి మనుగొండ నుండి కొమ్మాల గ్రామం వరకు బైక్ ర్యాలీగా వెళ్లడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...




# మద్యంలో విషం కలిపి భర్తను హతమార్చిన భార్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 12 తెలంగాణ భార్య వివాహేతర సంబంధం కట్టుకున్న భర్తను చంపేలా చేసిన దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకున్నది. పాల్వంచ మండలం పేట గ్రామానికి చెందిన నరేష్ భార్య వివాహేతర సంబంధం భర్తకు తెలియడంతో ఇంట్లో గొడవలు జరిగాయి. ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని మృతుడి భార్య రజిత తన బావ పథకం రచించారు. గత నెల 10వ తేదీన ఇద్దరి సాయంతో మద్యం బాటిల్లో విషం కలిపి నరేష్‌కు తాగించారు. అతడు మరణించారు. విచారణలో అసలు విషయాలు



భయటపడ్డట్లు పోలీసులు తెలిపారు.

# బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేఘులాదేవి



కొయ్యలగూడెం/మార్చి 12, నివాస్ న్యూస్ ప్రతినిధి కొయ్యలగూడెం లో బాలికల బీసీ హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ. గంగిరెడ్ల మేఘులాదేవి తనిఖీలో భాగంగా బాలికలను మీకు అందించే ఆహారం ఎలా ఉంటుంది అని అడగగా మాకు 9 నెలలు నుండి మంచి ఆహారం ఇస్తున్నారని గతం కంటే మెరుగ్గా వున్నట్లు మేఘులాదేవి కి బాలికలు తెలియచేశారు దింతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు హాస్టల్ వార్డెన్ కుసుమ తో మాట్లాడుతూ.చాల దూరప్రాంతాలనుండి విద్యార్థినిలు వచ్చి వుంటున్నారు అని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండాచూసు కొనే బాధ్యత మీదేనని, ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తెలియ చేయాలని వార్డెన్ కు తెలిపారు.అనంతరం బాలికలతో ముచ్చటించి ఎంతమంది స్ట్రెంత్ అని అడగగా 48 మంది అని జవాబు ఇవ్వటం జరిగింది. మీ వార్డెన్ మిమ్మల్ని ఎలా చూసుకుంటున్నారని అడగగా బాలికల మా ఇంటివద్ద మా తల్లి ఎలా చూసు కొంటారో ఇక్కడ అలానే చూసు కొంటారని సమాధానం చెప్పారు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియచేయండి అని విద్యార్థినిలకు మేఘులాదేవి చెప్పటం జరిగింది.

# పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి :కావలి పట్టణంకి చెందిన టిడిపి సీనియర్ నేత,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు -మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విజయలక్ష్మి కుమార్తె హరిప్రియ వివాహ కార్యక్రమం బుధవారం జలదంకి మండలం జమ్మలపాలెం కన్వెన్షన్ లో జరిగింది.శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్,ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .కావలి పట్టణంకి చెందిన రావుల రఘురాం సోదరుని కుమార్తె లక్ష్మీ ప్రసన్న వివాహం బుధవారం కావలి పట్టణ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానిక కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..కావలి పట్టణంకి చెందిన ముత్యాల మల్లికార్జున్ రెడ్డి- అరుణ రెడ్డి గార్ల కుమారుడు మనీష్ రెడ్డి వివాహం బుధవారం జలగంకి మండలం జమ్మలపాలెం ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో జరిగింది.ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయతీ రామచంద్రపురం గ్రామానికి చెందిన కావలి రూరల్ మండలం మాజీ టిడిపి అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు తల్లి సుబ్బమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొనగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు, పమిడి రవికుమార్ చౌదరి, కల్లగుంట మధుబాబు నాయుడు,తిరివీధి ప్రసాద్, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే నివాసంలో ఎంఎల్సి బీద రవిచంద్ర



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని బుధవారం వారి నివాసంలో బీద రవిచంద్రను కలిసారు. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంలో సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు.

# రోడ్లు, క్రీడా వికాసం, ఎన్టీఆర్ భరోసా, పై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్, ఆత్మకూరు మరియు ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లు క్రీడా వికాస కేంద్రం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పై తమ వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో జీరో ఓవర్ లో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న మా ఉదయగిరి ప్రాంతానికి గత 40 సంవత్సరాలుగా సరైన రహదారి లేదని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలను కలుపుతూ జిల్లా కేంద్రానికి వెళ్లే ఉదయగిరి టు నందవరం, నెల్లూరు పాలెం, టు వింజమూరు, మరియు సంగం టు కలిగిరి రోడ్లను డబల్ రూట్ గా విస్తరించి వేయాలని, రోడ్డు రవాణా శాఖ మంత్రిని సభాపతి ద్వారా కోరారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అక్టోబర్ నుండి ఆన్లైన్ లాగిన్ ఉందని, అంతకుముందు పింఛన్లకు కూడా లాగిన్ వచ్చే విధంగా చూడాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా వెనకబడిన సీతారాంపురం మండలంలో క్రీడాకారుల అభ్యున్నతి కోసం క్రీడా వికాస కేంద్రం మంజూరు చేయడం జరిగిందని. ఒక కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలు హైవే రోడ్డు విస్తీర్ణ లో కూల్చివేయటం జరిగిందని, అందుచేత మరో కోటి 80 లక్షలు మంజూరు చేయాలని సభాపతి ద్వారా మంత్రి వర్యులు కోరడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీ సమావేశాలలో ఉదయగిరి వాణి వినిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని మేధావుల సైతం అభినందిస్తున్నారు.

# కోవూరు పల్లిలో మిగిలిన ఆహారం బి ఎం ఆర్ యువసేన పంపిణీ



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కోవూరు పల్లి గ్రామానికి చెందిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు ఈరోజు వారి పెద్దకర్మ సందర్భంగా ఆహారం మిగిలినది మాకు తెలియజేసినారు మేము బి.ఎం.ఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మరియు వారి మిత్ర బృందం అక్కడకు చేరుకొని ఆహారం సేకరించి ముంగమూరు ఆదరణ కేంద్రంలో సభ్యులకు హైవే మీద ఉన్న పేదలకు పంచడం జరిగినది బి ఎం ఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఆహారం మిగిలిన వృధా కానివ్వకుండా తెలియజేస్తే మేము ఆహారాన్ని సేకరించి పేదలకు అనాధలకు అభాగ్యులకు పంచి పెడతామని తెలిపారు ఆహారం పంచిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు కోట జనార్ధన్ రెడ్డి కి కైపు అనిల్ రెడ్డి కి ప్రవీణ్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుకుంటున్నాము ఇట్లు సమీవుల్లా భాష బి ఎమ్ ఆర్ యువసేన

# ఈ మట్టి ఎక్కడిది?



కొల్లిపర నివాస్ న్యూస్ ప్రతినిధి :మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో కొల్లిపర నుండి శివలూరు వెళ్ళు రహదారిలో ఎన్నో రోజుల నుంచి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి మట్టిని నిల్వ ఉంచి అమ్ముకోవడం జరుగుతున్నది, ఆ పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. అదే విధంగా గత కొన్ని రోజుల క్రితం హనుమాన్ పాలెం గుంటూరు రహదారి మధ్యలో వంతెన మరమ్మత్తుల కొరకు తీసిన మట్టి మాయమైపోవడం జరిగినది, ఆ మాయం అయిపోయిన మట్టి ఇదేనా అంటూ ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, అక్రమ దారుడు ప్రభుత్వ స్థలాలతో పాటు ఆ ప్రదేశంలో ఉన్న స్మశాన వాటికలను కూడా ఆక్రమించడం జరుగుతున్నది, ఇంత జరుగుతున్న కూడా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం ఆశ్చర్యకరం, అధికారులు అక్రమ దారుల వద్ద నుండి రహస్య లబ్ధి పొందుతున్నారేమో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట

దత్తిరాజేరు :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో పోరుబాట పడతామని సిపిఎం నాయకులు జి.శ్రీనివాస్, వి.లక్ష్మి తెలిపారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా బుధవారం దత్తిరాజేరు మండలం మానాపురంలో పర్యటించారు. రైల్వే లైన్ బాధితులు సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి డబ్బులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే బ్రిడ్జి పనులు చేపట్టాలని ఆందోళన చేసిన సందర్భంగా తహశీల్దార్ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని బాధితులు తెలిపారు. సిపిఎం నాయకులు స్పందిస్తూ ఈ సమస్య పరిష్కారానికి పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ. 3.20లక్షల కోట్లు

## నేటి నుంచే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు షురూ

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 12

ఉదయం 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు పాత అసెంబ్లీ భవనంలో అసెంబ్లీ, మండలి భేటీతో ఈ సమావేశాలు మొదలవుతాయి. తొలిరోజు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సభ వాయిదాపడనుంది. ఆ తర్వాత శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) భేటీ నిర్వహిస్తారు. బడ్జెట్ సమావేశాలను ఎప్పటివరకు నిర్వహించాలి, ఏయే అంశాలను చేపట్టాలన్న దానిపై అందులో నిర్ణయం తీసుకుంటారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరగనుంది. గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపిన తరువాత సభ వాయిదా పడనుంది. శుక్రవారం హెూలీ పండుగ కావడంతో సెలవు ఉంటుందని, శనివారం వీలును బట్టి అసెంబ్లీ నిర్వహిస్తారని లేదంటే మళ్లీ సోమవారం అసెంబ్లీ ప్రారంభమవుతుందని సమాచారం. కాగా.. గత బడ్జెట్ కన్నా సుమారు పది శాతం అదనంగా రూ.3.20 లక్షల కోట్లతో ఈసారి బడ్జెట్ ఉండవచ్చని అధికారవర్గాలు చెబుతున్నాయి.

సభ ముందుకు రెండు బిల్లులు

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ ముగిసిన అనంతరం.. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ఆ బిల్లులపై చర్చించి ఆమోదించనున్నారు. తర్వాత ఈనెల 19న లేదా 20న 2025-26 బడ్జెట్‌ను అసెంబ్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు, శాఖల వారీ పద్దులపై చర్చిస్తారు. అనంతరం బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించే ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెడతారు. ఇందుకోసం ఈనెల 27 లేదా 29వ తేదీ వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

నిరసనలకు నో..!

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అటు అసెంబ్లీ, ఇటు ప్రభు త్వ, పోలీసు వర్గాలు సమన్వయంతో వ్యవహరించేలా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇప్పటికే ముందస్తు సమావేశాలు నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.

ఎవరి వ్యూహం వారిదే

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలతోపాటు ఎంఐఎం, సీపీఐ సిద్ధమయ్యాయి. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించడమే ప్రధాన ఉద్దేశంగా ఈసారి అధికార కాంగ్రెస్ అసెంబ్లీని వేదికగా చేసుకోనుంది.

ముఖ్యంగా కులగణన, ఎస్సీల వర్గీకరణతోపాటు



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు కోసం తీసుకున్న చర్యలు, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించేలా ప్రణాళికలు రచిస్తోంది. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటోంది.

ఆరు గ్యారంటీలు, కృష్ణా జలాలు, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం, రాష్ట్రంలో కరువు పరిస్థితులు, తాగు, సాగునీటి కొరత, యూరియా, సాగునీటి కోసం రైతుల ఇబ్బందులు తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇక బీజేపీ కూడా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే టార్గెట్‌గా ఈసారి బడ్జెట్ సమావేశాలకు హాజరుకానుంది.

బడ్జెట్ పరిస్థితి ఏమిటి?

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అంచనాలపై ఆసక్తి నెలకొంది. దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆర్థిక మాంద్యంతోపాటు రాష్ట్ర సొంత పన్ను రాబడులు తగ్గిపోవడం, రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ రాబడుల్లో తగ్గుదల, రెవెన్యూ రాబడులకు, ఖర్చుకు మధ్య భారీ తేడా ఉండటం, ప్రతిపాదిత బడ్జెట్ అంచనాలు, సవరించిన అంచనాలకు మధ్య రూ.50 వేల కోట్ల వరకు లోటు ఉండటం వంటివి కీలకంగా మారాయి.

అయితే అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని వాస్తవిక బడ్జెట్‌ను రూపొందించినట్టు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదించగా.. ఈసారి రూ.3.20 లక్షల కోట్ల వరకు ఉండవచ్చని ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో బడ్జెట్ పరిమాణం తగ్గినా ఆశ్చర్యం లేదని కూడా ఆర్థిక శాఖ వర్గాలు చెబుతుండటం గమనార్హం.

నిజానికి ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ పథకాలకు పెద్ద మొత్తంలో నిధులు వ్యయం కానున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్న ఫ్యూచర్ సిటీ, ఇందిరమ్మ ఇళ్లకు రూ.20 వేల కోట్లు, నీటిపారుదల రంగానికి రూ.19 వేల కోట్లు, విద్యుత్ రంగానికి సుమారు రూ.14 వేల కోట్లు, రవాణాకు రూ.5,800 కోట్లు, పెన్షన్ల పెంపు అమలుకు మరో రూ.8 వేల కోట్లు కావాలి.

ఇక యువ వికాసానికి రూ.6 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు రూ.11,500 కోట్లు కేటాయింపులు చేస్తారని భావిస్తున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి, వైద్యారోగ్య రంగాలకు కూడా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

# మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించండిహరీశ్‌రావు

గజ్వేల్, నివాస్ న్యూస్ మార్చి 12

మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సిద్దిపేట జిల్లాలో నిర్మించిన శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటానని గతంలో భూనిర్వాసిత గ్రామమైన ఏటిగడ్డ కిష్టాపూర్‌లో రేవంత్‌రెడ్డి నిరహార దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎం హెూదాలో ఉన్న రేవంత్‌రెడ్డి భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, ఆ బాధ్యత ఆయనపైనే ఉందని లేఖలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల నిర్మాణం, ఇంటి



స్థలాలు, మౌలిక సదుపాయాలు కల్పించామని మిగిలిన 10% సమస్యలు గత ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లోనే పెట్టిందన్నారు.

# భద్రాద్రి బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట :మండల పరిధిలోని వినాయకపురం సమీపంలోని శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయం ప్రాంగణం లో బుధవారం శ్రీరామ ఆగ్రో సర్వీసెస్, భద్రాద్రి బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి రక్తదానం చేయగా, శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయా సంస్థల బాధ్యులు మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని సికిల్ సెల్ అనీమియా, తలసేమియా బాధితులకు ఉచితంగా అందిస్తామని, గిరిజన ప్రాంతంలో నిర్వహించిన శిబిరానికి మంచి ఆదరణ రావడం హర్షనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జే.రమేష్, జీఎం కృష్ణ, శ్రీకాంత్, మేనేజర్ బి రాజు, రవిచంద్ర, తిరుపతిరావు, సింధు, కిషోర్, సన్నీ, లోకేష్, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.





# క్రోసూరు లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా..







క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 12 .మండలం కేంద్రమైన క్రోసూరు గ్రామ శివారులోచెరువుదగ్గరశ్రీఅభయఆంజనేయస్వామివారివిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా మేళ తాళాలతో జరిగింది. మూడు రోజుల పాటు హెూమాలు, యజ్ఞాలుయాగాలు నిర్వహించటంజరిగిందని ఆలయ నిర్వాహకులు , అర్చకులు తెలిపారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ నాయకులు కంచేటి సాయిబాబు పాల్గొని పూజలు నిర్వహించి, తాళాయపాలెం పీఠాధిపతులు శ్రీ శ్రీ శివస్వామి ఆశీస్సులు పొందారు, క్రోసూరు మాజీ యార్డ్ చైర్మన్ కాంద్రు కాశీయ్య తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈకార్యక్రమంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆలయ కమిటీ సభ్యులు సి.కామేశ్వరావు, కె. కృష్ణారావు, కె.గురనాథం, వి.బాలకృష్ణ,కె.రామాంజనేయులు,కె.కొండలరావు, కె.అంజిరెడ్డి, బి.వెంకటేశ్వరశర్మ, యంనాగేశ్వరరావు,యు.రోశయ్య, యం. రామాంజనేయులు, ఎ.వెంకట్రావు,అన్నదాన కార్యక్రమంలోభక్తులు, ప్రజలు సుమారుగా పదివేలు మంది పాల్గొన్నారు.

# గూగూడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి : దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

నార్పల (అనంతపురం) :నివాస్ న్యూస్ ప్రతినిధిశింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో జరిగే గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి అని ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు గూగూడు గ్రామానికి తరలివస్తారని భక్తుల సౌకర్యార్థం గూగూడులో పలు మౌలిక సౌకర్యాలతో పాటు గూగూడు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా,శింగనమలలోని శ్రీ రుష్య శ్రుంగ మునీశ్వర దేవాలయం,బుక్కరాయసముద్రం మండలం లోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయాల అభివఅద్ధికి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు.నియోజకవర్గ పరిధిలోని గూగూడు కుల్లాయిస్వామీ వారి ఉత్సవాలకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గంటారని,

ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ,పర్యాటక పుణ్యక్షేత్రం గా గుర్తింపు తో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అలాగే శింగనమల మండలంలోని పురాతన చరిత్ర కలిగి, కొండలో ఉన్న శ్రీ రుష్య శ్రుంగ మునీశ్వర దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి గుడి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని మంత్రి ని కోరారు. అలాగే బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయంలో ఇటీవల దక్షిణ భారతదేశంలోని అరుణాచాల అఖండ జ్యోతి తర్వాత మొట్టమొదటి సారిగా ఇక్కడ అఖండ జ్యోతి ఏర్పాటు చేయబడిందని. ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూమికి సంబంధించి అక్రమానలు తొలగించి, భక్తులకు గిరి ప్రదర్శన కొరకు సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. సమస్యలన్నీ విన్న మంత్రి వాటిపై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# క్రోసూరులో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధిమార్చి 12 పల్నాడు జిల్లా కోసూరులో బుధవారం శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ట సందర్భంగా భక్తులకు క్రోసూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ దనూష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివరావు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హెల్త్ అసిస్టెంట్లు ప్రేమ రాజు, ప్రహ్లాద్ ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట 7వ వార్షికోత్సవం.

ఎటపాక మండలం,నివాస్ న్యూస్ ప్రతినిది పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి 6 వ వార్షికోత్సవంపూర్తి అవుతున్న సందర్భంగా మార్చి 12 బుధవారం అంగరంగ వైభవంగా వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉదయం ఆంజనేయస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలతో అంకురార్పణ, దీపారాధన చేసి పూజలు ఆలయ పూజారి జక్కుల.శంకర్ ఆధ్వరంలో హనుమాన్ చాలీసా పారాయణం,రుద్ర సూక్తము, ఫల పంచామృతలు 14 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం 108 కలశాలతో , తమలపాకులతో ప్రత్యేక పూజా నిర్వహించారు భక్తులు పూజల ఒదుకొని తీర్థప్రసాద వితరణ స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కూడా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవనాసి







శ్రీను,గళ్ళ. సముద్రం, వాంశెట్టి. కిట్టయ్య, వాసం ధర్మయ్య, రాము,బూర. హరి, రాముపూనెం. దుర్గ, బుద్దుల.జానకి,బుద్దుల.నాగేష్ స్వామి ,తదితరులు పాల్గొన్నారు

# హెూ ఎగిరే మనసే.. ట్యూన్ లో ప్రయోగం



ప్రేమికుల గుండె గిల్లే మనసును సుతారంగా తాకే ఒక అందమైన పాట విని చాలా కాలమే అయ్యింది. స్వరాల హెూరులో సాహిత్యం వినిపించేది కూడా తక్కువే. ఇక ఇటీవలి కాలంలో లిరికల్ వ్యాల్యూస్ కంటే ట్యూన్ బేస్డ్ గానం యూత్ ని అలరిస్తోంది. ఇప్పుడు ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్ కళ్యాణం కమనీయం సాంగ్ దీనిని ప్రతిబింబిస్తోంది. 2023 సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా విడుదల కానుంది. కాన్సెప్ట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంతోష్ శోభన్ - ప్రియా భవానీ శంకర్ యూత్ హార్ట్ బీట్ ని టచ్ చేసే ప్రేమికులుగా నటించారు.ఇటీవలే విడుదలైన మొదటి పాట ఓ మానస ఇప్పటికే ఆకట్టుకుంది. తాజాగా హెూ ఎగిరే అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి కృష్ణకాంత్ సాహిత్యం అందించగా..శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించారు. కపిల్ కపిలన్ ఈ పాటను ఆలపించారు. యువహృదయాలను మీటే రొమాన్స్ ఈ పాటలో ప్రత్యేకం. ట్యూన్ పెప్పీగా ట్రెండీగా నేటితరానికి కనెక్టవుతుందనడంలో సందేహం లేదు. మ్యూజిక్ పరంగా డిఫరెంట్ ఇన్ స్ట్రుమెంటేషన్ ని శ్రవణ్ ప్రయత్నించారు. అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దేవి ప్రసాద్ - పవిత్ర లోకేష్ కీలక పాత్రల్లో నటించారు. కేదార్ శంకర్ ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు . కార్తీక్ ఘట్టమనేని (సినిమాటోగ్రాఫర్) ..రవీందర్ (ప్రొడక్షన్ డిజైనర్) పనితనం ఈ ఫీల్ గుడ్ మూవీకి అదనపు అస్సెట్ కానుంది.

రేస్ లో దూసుకెళుతున్న యువహీరో..

యంగ్ హీరో సంతోష్ శోభన్ ఇటీవలే మంచి రోజులు వచ్చాయి చిత్రంతో సక్సెస్ ని ఖాతాలో వేసుకున్నాడు. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమా చిన్న సినిమాల్లో పెద్ద విజయం సాధించింది. పేపర్ బోయ్ ఏక్ మినీ కథ చిత్రాలతో నటుడిగా ప్రూవ్ చేసుకున్న సంతోష్ మంచి రోజులు వచ్చాయి తో కమర్షియల్ హీరోగాను ట్రాక్ లోకి వచ్చాడు. ప్రస్తుతం యంగ్ హీరో లైనప్ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో చిత్రంలో ఛాన్స్ అందుకుంటున్నాడు.

# పండగ చేసుకుని రెండేళ్లయింది : రవితేజ



మాస్ మహారాజా రవితేజ నటించిన లేటెస్ట్ ఎంటర్ టైనర్ 'ధామాకా'. ఈ ఏడాది ప్రారంభంలో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని దక్కించుకున్నా రవితేజ 'ధమాకా' మూవీతో మళ్లీ సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేశాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'ఖిలాడీ' ఆ తరువాత 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తరువాత యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'తో ఊహించని విధంగా సక్సెస్ ని సొంతం చేసుకుని బాక్సాఫీన్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్నాడు. సక్సెస్ పండగ చేసుకుని దాదాపు రెండేళ్లు అవుతోందని ఈ సందర్భంగా రవితేజ గుర్తు చేసుకున్నారు 'ధామాకా' మూవీ బాక్సాఫీస్ వద్ద రాంపేజ్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ సెలబ్రేషన్స్ ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవితేజ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధమాకా' కోసం పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎడిటర్ ప్రవీణ్ పూడి ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లకు థాంక్స్ అన్నారు. టెక్నీషియన్స్ అంతా అద్భుతంగా పని చేశారని కార్తీక ఘట్టమనేని ఎక్స్ లెంట్ విజువల్స్ ఇచ్చాడన్నారు. సినిమాలో అందరం అందంగా వున్నామంటే దానికి కారణం కార్తీక్ ఘట్టమనేనినే అన్నారు. సినిమా విజయానికి ప్రధాన కారణం మా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ అని తనుసాలీడ్ మ్యూజిక్ ని అందించాడని ఈ సినిమాతో తను నెక్ట్ లెవెల్ కి వెళతాడన్నారు. 'ధమాకా' సక్సెస్ కి మరో కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారని వారు సినిమాని ప్రమోట్ చేసిన విధానం సినిమాపై వారు చూపించిన పాజిటివిటీ చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. విశ్వప్రసాద్ విశేక్ అద్భుతమైన వ్యక్తులని ఈ బ్యానర్ లో నేను వరుసగా సినిమా చేస్తానని తెలిపారు. తులసీగారు చమ్మక్ చంద్ర జయరాం గారు చిరాగ్ ఇలా అందరూ అద్భుతంగా నటించారన్నారు. రావు రమేష్ హైపర్ ఆది 'ధమాకా'లో మరో హైలైట్. పాత సినిమాల్లో రావు గోపాల్ రావు అల్లు ఆరమలింగయ్య గారిలా అద్భుతంగా వినోదాన్ని పండించారని తెలిపారు. శ్రీలీల సినిమాకు మరనో అదనపు ఆకర్షణగా నిలిచింది. అందం అభినయంప్రతిభ అన్నీ తనలో వున్నాయన్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తను పెద్ద స్టార్ అవుతుందన్నారు. సినిమా విజయానికి ప్రసన్నకుమార్ డైలాగ్ లు మరో కారణమని తను రాసిన డైలాగ్ లని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇంద్ర' స్పూఫ్ పర్సర్ బైక్ సాంగ్ ఐడియా తనదేనన్నారు. రామజోగయ్య శాస్త్రి కాసర్లశ్యామ్ మంచి సాహిత్యాన్ని అందించారని సినిమాకు త్రినాథరావు నక్కిన డ్రైవర్ నేను కండక్టర్ అంటూ నవ్వులు కురిపించారు. త్రినాథరావు ప్రసన్న కాంబో ఎప్పుడూ సూపర్ హిట్టే. సెకండ్ హ్యాట్రిక్ లోకి ఎంటరయ్యారు. ధమాకా సినిమాకు అభిమానులు చేసిన హడావిడీ అంతా ఇంతా కాదని పండగ చేసుకుని రెండేళ్లవుతోందని ఇకపై పండక్కి గ్యాప్ ఇవ్వొద్దు. పండగమీద పండగ చేసుకోవాలి' అన్నారు.

# ఆయన డైరెక్షన్ లో చేయాలని ఉందన్న ప్రభాస్..!



రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి తో తన స్థాయిని పాన్ ఇండియా రేంజ్ కు పెంచుకున్నాడు. బాహుబలి తర్వాత తన ప్రతి సినిమా నేషనల్ వైడ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు ప్రభాస్. అలాంటి ప్రభాస్ తనకు ఒకరి డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందని చెప్పాడు. లేటెస్ట్ గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో లో గెస్ట్ గా వచ్చిన బాలయ్య ఆ షోలో తనకు డైరెక్టర్స్ లో మణిరత్నం గారంటే ఇష్టమని చెప్పాడు. ఆయన డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందన్న ఆసక్తిని చెప్పాడు ప్రభాస్. ఆయనతో పాటు బాపు గారి డైరెక్షన్ అంటే ఇష్టమని అన్నారు ప్రభాస్. బాపు గారి డైరెక్షన్ చేస్తున్నారనే తాను శ్రీరామరాజ్యం చేశానని అన్నారు బాలయ్య. పెదనాన్నతో భక్త కన్నప్ప తీసింది కూడా బాపు గారే అన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. బాపు గారి డైరెక్షన్ లో ప్రభాస్ సినిమా ఎలాగు చూడలేకపోయాం. సో ప్రభాస్ తనకు ఇష్టమైన మణిరత్నం డైరెక్షన్ లో అయినా సినిమా చేస్తాడేమో చూడాలి.ప్రభాస్ చేస్తాను అంటే మణిరత్నం కూడా ఆయనకు తగిన కథ సిద్ధం చేసి సినిమా చేసే అవకాశం ఉంది. ప్రభాస్ మణిరత్నం సినిమా అంటే ఆ మూవీ రేంజ్ వేరే లెవల్ లో ఉంటుంది. ప్రస్తుతం ప్రభాస్ సలార్ ఆదిపురుష్ ప్రాజెక్ట్ కె రాజా డీలక్స్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలన్ని పూర్తయ్యాక కానీ ప్రభాస్ తన నెక్ట్ సినిమా చేసే ఛాన్స్ లేదు. సందీప్ వంగతో స్పిరిట్ కూడా ఈ సినిమాల తర్వాతనే ఉంటుందని తెలుస్తుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# ఇస్మార్ట్ అందాల నిధి దాన్ని ఎక్కువ నమ్ముతుందట!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా తమిళంతో పాటు తెలుగులో కూడా చాలా సినిమాల్లో నటించింది. కానీ ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుసగా ఆఫర్లను దక్కించుకోలేక పోతుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. అయినా కూడా ఈమెకు తెలుగు లో స్టార్ హీరోలకు జోడీగా ఆఫర్లు రావడం లేదు. హరి హర వీరమల్లు సినిమా విడుదల అయ్యి భారీ విజయం సాధిస్తే అయినా నిధి అగర్వాల్ కు తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. తాజాగా నిధి అగర్వాల్ ఒకానొక సందర్భంగా అదృష్టం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినిమా రంగంలో రాణించాలి అంటే అందం ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉండాలి. అదృష్టం అనేది లేకపోతే ఎవరికి ఏది కలిసి రాదు. సినిమా రంగంలో అదృష్టం అనేది అత్యంత కీలకం. కొన్ని కథలు వినడానికి అద్భుతంగా ఉంటాయి. కానీ సినిమా వేరే విధంగా వస్తుంది. విన్నప్పుడు.. పేపర్ పై ఉన్నప్పుడు కథలు సుమారుగా అనిపిస్తాయి. కానీ సినిమా గా వచ్చి భారీ విజయాలను సొంతం చేసుకుంటాయి. అందుకు కారణం 90 శాతం అదృష్టమే అంటూ నేను భావిస్తాను అంటూ నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. తనకు అదృష్టం కలిసి రావడం లేదు అన్నట్లుగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. కథలను పూర్తి స్వేచ్ఛ గా ఎంపిక చేసుకునే స్థాయికి నేను చేరుకోలేదు అన్నట్లుగా కూడా నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. డాన్స్ కు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటించాలని తాను కోరుకుంటున్నట్లుగా పేర్కొంది. ఇప్పటి వరకు పలు భాషల్లో నటించినా కూడా అన్నీ ఒకే తరహా పాత్రలను తాను చేసినట్లుగా ఆమె చెప్పింది. కమర్షియల్ సినిమాల్లో నటిస్తున్న కారణం గా ప్రతి పాత్ర కూడా ఒకేలా ఉంటుందని ఆమె చెప్పింది.